నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 15 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 15, 2023 | JANAGAON | పేజీలు PAGES : 8




దేవరుప్పలలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## అప్పుల పేరుతో గ్యారెంటీలు వాయిదా వేస్తారా?

- పాలకుర్తి ప్రజల తీర్పును గౌరవిస్తున్నా
- నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తా
- నిత్యం కార్యకర్తల మధ్యే ఉంటా
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8



వరి కోస్తున్న యంత్రం

## వరుణ్‌రెడ్డి.. ఎన్పీడీసీఎల్ సీఎండీ



- రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు
- వరుణ్‌రెడ్డిది 2019 ఐఏఎస్ బ్యాచ్

2

- ముమ్మరంగా యాసంగి పనులు
- వరివైపే రైతుల మొగ్గు
- ఆ తర్వాత మక్కకు ప్రాధాన్యం
- అందుబాటులో ఎరువులు, విత్తనాలు

# ఓ వైపు కోతలు మరో వైపు నాట్లు

- మధ్య పేజీలో



నాటు వేస్తున్న కూలీలు

జిల్లాలో యాసంగి సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే పలు చోట్ల విచిత్రంగా ఓవైపు వరికోతలు ఇంకా కొనసాగుతుండగా మరోవైపు ఏకంగా వరినాట్లు ఊపందుకున్నాయి. ఎక్కువ మంది రైతులు వరిపైపే మొగ్గు చూపుతుండగా ఆ తర్వాత మక్కకు ప్రాధాన్యం ఇస్తున్నారు. నిన్నమొన్నటిదాకా ఎన్నికల ముచ్చట్లలో మునిగి తేలిన రైతులు, ఇప్పుడు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ యేడు వర్షాలు తక్కువే పడినా ఒకేసారి కురిసిన భారీ వర్షాలు, ప్రాజెక్టుల నుంచి వచ్చిన నీటితో చెరువులు పూర్తిస్థాయిలో నిండి కళ కళ లాడుతున్నాయి. ఇక ఎరువులు, విత్తనాలు సైతం పుష్కలంగా అందుబాటులో ఉండడంతో అన్నదాతలు నిశ్చింతగా వ్యవసాయ పనుల్లో బిజీ అవుతున్నారు.

*-హనుమకొండ సబర్బన్, డిసెంబర్ 14*

## ములుగు అభివృద్ధికి కృషి చేస్తా..

- మరోసారి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా..
- ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తాం..
- పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- సెక్రటేరియట్‌లో మంత్రిగా బాధ్యతల స్వీకరణ

8



సెక్రటేరియట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న సీతక్క, పక్కన పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా

## స్కూలు గుర్తింపు కోసం వసూళ్లు

- డీఈవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్
- కలెక్టర్‌కు వాట్సాప్‌లో ఫిర్యాదులు
- శ్రీవాణిని సస్పెండ్ చేస్తూ ఆర్జేడీ ఉత్తర్వులు

2

సన్న బియ్యం కొందామంటే వెన్నులో వణుకు పుడుతున్నది. వారంలోనే క్వింటాల్‌పై సుమారు రూ.800 దాకా పెరగడం సామాన్యులను ఆందోళనకు గురిచేస్తున్నది. కిలో బియ్యం రూ.52 నుంచి రూ.60దాకా ధర ఉండడం, త్వరలోనే రూ.100కు కూడా చేరే అవకాశాలు ఉండడంతో మరింత గుబులు పుట్టిస్తున్నది. మార్కెట్‌లో డిమాండ్‌ను ఆసరాగా చేసుకొని బియ్యాన్ని 'బ్లాక్' చేస్తూ పెద్ద ఎత్తున దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చూసి అందుబాటు ధరకే అందరికీ బియ్యం అందేలా చూడాలనే విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. *- హనుమకొండ, డిసెంబర్ 14*



## సన్నబియ్యం.. వెన్నులో వణుకు..

-2లో

సన్నం బియ్యం ధరలకు రెక్కలు

- వారంలోనే క్వింటాల్‌కు రూ.800 పెంపు
- కిలో రూ.52 నుంచి రూ.60కి పైనే
- కొనలేని స్థితిలో సామాన్యులు
- 'బ్లాక్ మార్కెట్' వల్లే ఈ దుస్థితికి కారణమంటూ ఆరోపణలు
- అధికారులు చర్యలు తీసుకోవాలని విన్నపాలు